


- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రెవెన్యూ ఉద్యోగులు బలి పశువులుగా మారుతున్నారు.
- అక్రమార్కులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారు,
- ప్రభుత్వం వెంటనే రెవిన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి,
- రాష్ట్రంలో నానాటికీ పెరుగుతున్న దాడులను అరికట్టాలి..
- ఉద్యోగులకు పని ప్రదేశంలో రక్షణ కరువైతే ఉద్యోగాలు చెయ్యలేరు
- ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం నింపాలి
- గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్(జిపిఒఎటిజి కమిటీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు

వనం నాగయ్య, కెరటం న్యూస్

రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు ప్రభుత్వానికి విన్నవించారు. ఇటీవల వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ పాలన ఆఫీసర్ నర్సింహాస్వామి పై అక్రమముగా చెరువు మట్టి తరలిస్తున్న వారిని తహసీల్దార్ ఆదేశాలమేరకు అడ్డుకున్నందుకు గ్రామ పాలన ఆఫీసర్ పై దాడి చేయడం జరిగినది, తాజాగారంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తుర్కయంజాల్ గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న గిర్దావర్ ప్రేమ్ కుమార్ మరియు జీపీవో హనుమంతు నాయక్ పై జరిగిన దాడిని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. రెవెన్యూ ఉన్నతాధికారులైన ఆర్డీవో మరియు తహసీల్దార్ ఆదేశాల మేరకు వివాదాస్పద భూమి వద్ద విధులు నిర్వహించడానికి వెళ్లిన ప్రభుత్వ ఉద్యోగులపై దౌర్జన్యానికి పాల్పడటం అత్యంత విచారకరం మరియు ఆందోళనకరమని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు అన్నారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను అడ్డు కోవడం, వారి గుర్తింపు కార్డును లాక్కోవడం, దుర్భాషలాడటం, భౌతిక దాడికి పాల్పడటం అలాగే కులం పేరుతో అవమానించడం హేయమైన చర్య, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైనవి. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలంటే విధినిర్వహణలో ఉన్న అధికారులకు భద్రత, గౌరవం మరియు సహకారం లభించాలి. ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బ తీస్తాయి. ఈ ఘటనపై ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రెవెన్యూ అధికారులకు తగిన రక్షణ కల్పించాలని కోరుతున్నాము, రాత్రింబవళ్లు రెవెన్యూ ఉద్యోగులు ప్రజాభివృద్ధిలో, సంక్షేమ పథకాలు అమలులో, ప్రజాస్వామ్య విలువలు కాపాడుటలో, శాంతి భద్రతల పరిరక్షణ లో, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిరంతరం అంకితభావంతో విధులు నిర్వహిస్తారు, రెవెన్యూ ఉద్యోగులకు సరైన ప్రొటెక్షన్ లేకపోవడం వలన అక్రమదారులకు కంటగింపుగా రెవెన్యూ ఉద్యోగులు మారినారు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రెవెన్యూ ఉద్యోగులు తమ కుటుంబాలను సైతం వదులుకొని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ విధులు నిర్వహించుటలో, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిమగ్నమై విధులు నిర్వహిస్తారు రెవిన్యూ ఉద్యోగుల కు ప్రాణరక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి రెవెన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పిస్తూ అన్ని జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేస్తూ భద్రతకల్పించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం, గరికె ఉపేంద్రరావు (రాష్ట్ర అధ్యక్షులు), డాక్టర్ అర్జున్ మల్లారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఆర్ విజయ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కంది శిరీష రెడ్డి మహిళా అధ్యక్షురాలు, కదుమూరు చంద్రయ్య, వీరన్న, లక్ష్మీ నర్సింగులు, చిరంజీవి, కోటేశ్వర రావు, నరసింహారావు లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు ఇకనైనా రెవెన్యూ ఉద్యోగులకు సర్కారు అండగా నిలవాలన్నారు.